# మున్నూరుకాపులు.. చైతన్యవంతులు

ధర్మపురి: మాట్లాడుతున్న ధర్మపురి అభ్యర్థి, మంత్రి కొప్పుల ఈశ్వర్, హాజరైన మున్నూరుకాపులు





- కేసీఆర్‌ను హ్యాట్రిక్ సీఎం చేయాలి
- ధర్మపురి అభ్యర్థి, మంత్రి కొప్పుల ఈశ్వర్
- ధర్మపురిలో మున్నూరు కాపుల ఆత్మీయ సమ్మేళనం

ధర్మపురి, నవంబర్ 8: మున్నూరు కాపులు చైతన్యవంతులని, స్వరాష్ట్రంలో అన్నిరంగాల్లో ప్రాధాన్యం కల్పించామని ధర్మపురి అభ్యర్థి, మంత్రి కొప్పుల ఈశ్వర్ పేర్కొన్నారు. బుధవారం ధర్మపురి పట్టణంలోని ఎస్‌హెచ్ గార్డెన్స్‌లో మున్నూరుకాపుల ఆత్మీయ సమ్మేళనానికి ముఖ్య అతిథిగా హాజరై, మాట్లాడారు. మొదటి నుంచీ మున్నూరుకాపులు బీఆర్‌ఎస్‌కు వెన్నుదన్నుగా ఉన్నారనీ, వారి సంక్షేమానికి బీఆర్‌ఎస్ కట్టుబడి ఉందని మంత్రి పేర్కొన్నారు. బీసీల్లో ఎంతో చైతన్యం కలిగిన మున్నూరుకాపులకు బీఆర్‌ఎస్ సముచిత స్థానం కల్పిస్తున్నదని, ఈ క్రమంలో రాజకీయాల్లో కీలకపాత్ర పోషిస్తున్నారని చెప్పారు. రాష్ట్రంలో మున్నూరు కాపులు ప్రధానంగా వ్యవసాయదారులుగా ఉన్నారని, కొన్ని ప్రాంతాల్లో మోతుబరి రైతులుగా, భూస్వాములుగా ఉన్నారని వివరించారు. రైతుబంధు, రుణమాఫీ లాంటి పథకాల్లో ఎక్కువ శాతం వారికే లబ్ధికలుగుతున్నదని, ఈ క్రమంలో మున్నూరు కాపులు బీఆర్‌ఎస్ ప్రభుత్వానికి కాపుగా ఉండాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్, బీజేపీల్లో మున్నూరు కాపులు సహా బీసీలకు చోటు లేదని, మొన్నటికి మొన్న పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి అనుచిత వాఖ్యల వల్లే పొన్నాల లక్ష్మయ్య బయటకు వచ్చారని గుర్తుచేశారు. అనంతరం మున్నూరు కాపుల పూర్తి స్థాయి మద్దతు బీఆర్‌ఎస్‌కే నంటూ ఏకగ్రీవ తీర్మానం చేశారు. అనంతరం మంత్రి ఈశ్వర్‌ను ఘనంగా సన్మానించారు. ఇక్కడ జడ్పీ చైర్‌పర్సన్ దావ వసంత, మున్సిపల్ చైర్‌పర్సన్ సంగి సత్తెమ్మ, జడ్పీటీసీ బత్తిని అరుణ, ఏఎంసీ చైర్మన్ అయ్యోరి రాజేశ్‌కుమార్, మండల ఆర్బీఎస్ కన్వీనర్ సౌళ్ల భీమయ్య, పీఏసీఎస్ చైర్మన్ సౌళ్ల నరేశ్, ఆర్బీఎస్ పట్టణ అధ్యక్షుడు వొడ్నాల మల్లేశం, ఆర్బీఎస్ డైరెక్టర్ భారతపు గుండయ్య, కౌన్సిలర్లు వొడ్నాల ఉమాలక్ష్మి, నాయకులు బండి మురళి, స్తంబంకాడి మహేశ్, తదితరులున్నారు..

# కోరుట్లలో అల్లర్లు సృష్టించేందుకు కుట్రలు

- గెలుపు కోసం కొందరి ఎత్తులు
- ప్రజలు అప్రమత్తంగా ఉండాలి
- ఇక్కడ నాన్‌లోకల్ వ్యక్తులకు స్థానం లేదు
- నేను స్థానికుడిని.. ఆశీర్వదించండి
- కోరుట్ల అభ్యర్థి డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల



కోరుట్ల: నామినేషన్ అనంతరం సంజయ్‌కి ఘన స్వాగతం పలుకుతున్న బీఆర్‌ఎస్ కార్యకర్తలు

కోరుట్ల, నవంబర్ 8: 'ఎన్నికల్లో ఎలాగైనా గెలవాలని కొందరు నాన్‌లోకల్ వ్యక్తులు కొత్త ఎత్తులు వేస్తున్నరు. ప్రశాంతంగా ఉన్న కోరుట్లలో అలజడి రేపేందుకు కుట్ర పన్నుతున్నరు. అల్లర్లు సృష్టించేందుకు ప్లాన్లు వేస్తున్నరు. ప్రజలారా అప్రమత్తంగా ఉండండి. అలాంటి దుష్టశక్తులకు ఈ ఎన్నికల్లో గట్టి బుద్ధి చెప్పండి' అని కోరుట్ల అభ్యర్థి డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల పిలుపునిచ్చారు. బుధవారం కోరుట్ల పట్టణంలోని ఎలక్షన్ రిటర్నింగ్ కార్యాలయంలో నామినేషన్ వేసిన సంజయ్, తన తండ్రి ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావుతో కలిసి విలేకరులతో మాట్లాడారు. పోరాడి సాధించుకున్న తెలంగాణలో సీఎం కేసీఆర్ సారథ్యంలో అద్భుతమైన ప్రగతి సాధించుకున్నామన్నారు. పదేళ్ల బీఆర్‌ఎస్ పాలనలో తెలంగాణ దేశంలోనే అన్ని రంగాల్లో నంబర్ వన్ స్థానంలో నిలిచిందని పేర్కొన్నారు. తలసరి ఆదాయం, స్థూల ఆదాయంలో గణనీయమైన స్థానాన్ని సుస్థిరం చేసుకున్నామన్నారు. సంక్షేమంలో, వ్యవసాయ, ఐటీ, పరిశ్రమ రంగాల్లో దూసుకుపోతున్నామని చెప్పారు. సీఎం కేసీఆర్ విజన్‌తోనే తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి సాధ్యమైందన్నారు. సీఎం కేసీఆర్ హయాంలో తెలంగాణ ప్రజలు శాంతియుత వాతావరణంలో జీవనం సాగిస్తున్నారన్నారు. తెలంగాణ బిడ్డ పాలనలో రాష్ట్రం సుసంపన్నమైందన్నారు. రాష్ట్రాన్ని అస్థిరత పాలు చేసేందుకు ఢిల్లీ పాలకులు చేస్తున్న కుటిల ప్రయత్నాన్ని ప్రజలు ఓటు అనే ఆయుధంతో తిప్పికొట్టాలన్నారు. కోరుట్లలో ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు అన్ని రంగాల్లో నియోజకవర్గాన్ని అభివృద్ధి చేశారని, ఇచ్చిన హామీలకు రెట్టింపు పనులు చేసి ప్రజల మనస్సులో చోటు సంపాదించుకున్నారని కొనియాడారు. నియోజకవర్గంలో పార్టీలకతీతంగా అన్ని వర్గాలకు ప్రజలకు సమన్యాయం చేశామన్నారు. 'నేను స్థానిక బిడ్డను. మీలో ఒకడిగా ఆదరించి గెలిపించి నియోజకవర్గ ప్రజలకు సేవా చేసే భాగ్యం కలిగించాలని' సంజయ్ విజ్ఞప్తి చేశారు.

**సంజయ్‌ను గెలిపించాలి: ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు**

కోరుట్ల నియోజకవర్గంలో ఇచ్చిన హామీలు అన్నింటిని నెరవేర్చినట్లు ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు తెలిపారు. కోరుట్ల, మెట్‌పల్లి పట్టణాలను అభివృద్ధిలో ముందుంచానన్నారు. తన తనయుడు సంజయ్ కోరుట్ల ప్రజల సమస్యలు తెలిసిన వాడని, ఆదరించాలని కోరారు. కరోనా కష్టకాలంలో ప్రజల కష్టాలు పంచుకున్నాడని ప్రజలకు అవసరమైన మందులు, ఇంజక్షన్లు అందించి బాసటగా నిలిచాడని గుర్తుచేశారు. విద్యావంతుడైన సంజయ్ గెలుపుతో కోరుట్ల నియోజకవర్గం విద్యా, వైద్య, ఐటీ రంగాల్లో మేటిగా నిలుస్తుందని చెప్పారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# 3 గంటల కరెంటిచ్చే కాంగ్రెస్సా.. 24 గంటలిచ్చే బీఆర్‌ఎస్సా



కథలాపూర్ : గంభీర్‌పూర్‌లో చల్మెడకు గొర్రె పిల్లను బహుమతిగా ఇస్తున్న యాదవులు

- ఎవరు కావాలో మీరే నిర్ణయం తీసుకోండి
- సేవ చేసేందుకే వచ్చా.. ఒకసారి ఆశీర్వదించండి
- వేములవాడ అభ్యర్థి చల్మెడ లక్ష్మీనర్సింహారావు
- కథలాపూర్ మండలంలోని పలు గ్రామాల్లో ప్రచారం

కథలాపూర్, నవంబర్ 8: 'ఎంతోమంది అమరుల త్యాగాలతో.. ఏండ్ల పాటు కొట్లాడి సాధించుకున్న తెలంగాణను దొంగల చేతిలో పెట్టవద్దు. వ్యవసాయానికి కాంగ్రెస్ మూడు గంటల కరెంట్ సరిపోతుందని అంటున్నది. సరిపోతదా..? పొలం పారుతదా..? రైతులు ఆలోచించాలి. నేనొక్కటే అడుగుతున్నా.. సాగుకు పుష్కలంగా నీళ్లు ఇచ్చి, 24 గంటల కరెంట్ ఇచ్చే బీఆర్‌ఎస్ కావాలా.. మూడు గంటలిచ్చి గోసపెట్టే కాంగ్రెస్ కావాలా..? మీరే ఆలోచించుకోవాలి' అని వేములవాడ అభ్యర్థి చల్మెడ లక్ష్మీనర్సింహారావు ప్రజలకు పిలుపునిచ్చారు. 'గడప గడపకూ గులాబీ జెండా' కార్యక్రమంలో బుధవారం కథలాపూర్ మండలం గంభీర్‌పూర్, బొమ్మెన, దూలూర్, దుంపేట గ్రామాల్లో మార్క్‌ఫెడ్ మాజీ చైర్మన్ లోక బాపురెడ్డితో కలిసి ఎన్నికల ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో చల్మెడకు మహిళలు బతుకమ్మలతో, గంగపుత్రులు వలలతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా చల్మెడ మాట్లాడారు. సీఎం కేసీఆర్ నాయకత్వంలో కొట్లాడి సాధించుకున్న రాష్ట్రం అభివృద్ధిలో దూసుకెళ్తున్నదని, సంక్షేమంలో దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నదని కొనియాడారు. అన్నింటా అభివృద్ధి చెందిన తెలంగాణను దొంగల చేతిలో పెట్టి మోసపోవద్దని సూచించారు. ప్రభుత్వ సంక్షేమ ఫలాలు సక్రమంగా అందాలన్నా..? రాష్ట్రం మరింత అభివృద్ధి చెంది పేద ప్రజల బతుకుల్లో వెలుగులు నింపాలన్నా మళ్లీ కారు గుర్తుకు ఓటేసి సీఎం కేసీఆర్‌ను మూడో సారి సీఎంను చేయాలని కోరారు. సేవ చేయాలనే ఆశయంతో ముందుకు వస్తున్న తనకు ఒకసారి అవకాశం ఇవ్వాలని కోరారు. మార్క్‌ఫెడ్ మాజీ చైర్మన్ లోక బాపురెడ్డి మాట్లాడుతూ గ్రామాల్లో ఇప్పటి వరకు అనేక సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులు చేస్తున్నామన్నారు. ఇంకా మరింత అభివృద్ధి జరగాలంటే కారు గుర్తుకు ఓటేసి ఎమ్మెల్యేగా చల్మెడ లక్ష్మీనర్సింహారావును గెలిపించాలని కోరారు.

**నామినేషన్ ఖర్చుల కోసం రూ.10 వేలు**

తమ గ్రామంలో ప్రచారానికి వచ్చిన వేములవాడ అభ్యర్థి చల్మెడ లక్ష్మీనర్సింహారావుపై దూలూర్ గ్రామ మహిళలు అభిమానం చూపారు. ఎన్నికల నామినేషన్ ఖర్చుల కోసం రూ.10 వేలు అందించారు. అనంతరం భారీ మోజార్టీతో గెలిపించుకుంటామని హామీ ఇచ్చారు. ఆయా కార్యక్రమాల్లో ఎంపీపీ జవ్వాజి రేవతి, జడ్పీటీసీ నాగం భూమయ్య, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు గడీల గంగప్రసాద్, ఎంపీటీసీల ఫోరం మండలాధ్యక్షుడు బొడ్డ బాలు, సర్పంచులు, ఎంపీటీసీలు పోతు సింధూజ, రాజశేఖర్, పిడుగు లావణ్య, తిరుపతిరెడ్డి, అంబటి లత, పురుషోత్తం, మల్యాల రమేశ్, ఏఎంసీ చైర్మన్ గుండారపు సౌజన్య, గంగాధర్, కోఆప్షన్ సభ్యుడు ఎండీ రఫీ, వైస్ ఎంపీపీ గండ్ర కిరణ్‌రావు, సింగిల్‌విండో చైర్మన్ దాసరి గంగాధర్, వైస్ చైర్మన్ శీలం మోహన్‌రెడ్డి, నాయకులు వర్ధినేని నాగేశ్వర్‌రావు, సోమ దేవేందర్‌రెడ్డి, కల్లెడ శంకర్, గడ్డం భూమారెడ్డి, మామిడిపెల్లి రవి, ఏజీబీ మహేందర్, కేతిరెడ్డి మహిపాల్‌రెడ్డి, చెక్కపెల్లి రాజ్‌కుమార్, రొక్కం హరీశ్‌రెడ్డి, చీటి విద్యాసాగర్‌రావు, మిర్యాల వెంకటేశ్వర్‌రావు, నల్ల గంగాధర్, రమేశ్, స్వామి, ప్రతాప్‌రెడ్డి, శ్రీనివాస్, కిషన్‌రెడ్డి, వేణుగోపాల్, శ్రీహరి, రాకేశ్ ఉన్నారు.

# నిండు మనసుతో దీవించండి



జగిత్యాలరూరల్ : బీఆర్‌ఎస్‌లో చేరిన నాయకులతో ఎమ్మెల్యే అభ్యర్థి సంజయ్ కుమార్

- ప్రతిపక్షాలను నమ్మితే ఆగమైతరు
- జగిత్యాల ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సంజయ్ కుమార్
- హన్మాజీపేట, కండ్లపల్లి మధ్య కార్నర్ మీటింగ్

జగిత్యాల రూరల్, నవంబర్ 8: 'నేను మీ బిడ్డను. మీ కష్టాలు, కన్నీళ్లు తెలిసిన వ్యక్తిని. జగిత్యాల బీఆర్‌ఎస్ అభ్యర్థి మరోసారి మీ ముందుకు వస్తున్నా. ఈ అభివృద్ధి ఇలాగే కొనసాగాలంటే మళ్లీ అవకాశం ఇవ్వండి. నిండు మనసుతో దీవించి అసెంబ్లీకి పంపించండి.' అంటూ జగిత్యాల అభ్యర్థి, ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ప్రజలకు పిలుపునిచ్చారు. బుధవారం జగిత్యాల రూరల్ మండలం హన్మాజీపేట, కండ్లపల్లి మధ్య కార్నర్ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా కండ్లపల్లి గ్రామం నుంచి 70 మంది, హన్మాజీపేట నుంచి 100 మంది వివిధ పార్టీల నుంచి బీఆర్‌ఎస్‌లో చేరగా, వారికి ఎమ్మెల్యే కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. జగిత్యాల నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తానని, ఆదర్శంగా నిలుపుతానన్నారు. పోరాడి సాధించుకున్న రాష్ట్రాన్ని అన్నిరంగాల్లో దేశానికే ఆదర్శంగా నిలిపిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందని కొనియాడారు. రాష్ట్రంలో విద్య, వైద్యం, వ్యవసాయంతో ప్రత్యేక శ్రద్ధ చూపిస్తున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్నదన్నారు. ప్రభుత్వం చేపడుతున్న పలు అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్శితులై వివిధ పార్టీల నుంచి బీఆర్‌ఎస్‌లోకి వస్తున్నారని చెప్పారు. కొత్త పాత అనే తేడా లేకుండా కార్యకర్తలందరూ సమన్వయంతో పనిచేయాలని సూచించారు. గురువారం నామినేషన్ వేస్తున్నందున అందరూ తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఇక్కడ బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు బాల ముకుందం, ప్రజాప్రతినిధులు బొడ్డు దామోదర్, చంద రజిత, నారవెల్లి నర్సయ్య, కత్తి నర్సయ్య, గ్రామశాఖ అధ్యక్షులు కోల గంగారావు, నారవేని నరేష్, నాయకులు కత్తి రవి, బుర్ర రవి, కత్తి రాములు, లక్ష్మీనర్సయ్య, చంద్ర ప్రతాప్ రావు, మల్లేశ్, సాయిరాం, రవిందర్, గంగారాం, రాకేశ్, ప్రభాకర్ రావు, భూమారావు, నర్సయ్య, లచ్చయ్య, నారాయణ, నరేష్, రాజు, అశోక్, మైపాల్ రావు పాల్గొన్నారు.